


అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక




సంపుటి: 01 సంచిక : 254. ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ శుక్రవారం.27.06.2025 పేజీలు:4, వెల:రూ.1.00

# డ్రగ్స్‌కు అడ్డాగా మారిస్తే సహించం

**మత్తు జోలికెళ్తే వెన్నులో వణుకు పుట్టాలి**
**ఆనవాళ్లు దొరికితే విద్యాసంస్థలపైనా కేసులు**
**యువతరం జీవితాలను నాశనం చేసుకోవద్దు**
**గంజాయిని అరికట్టేందుకు ఈగల్ సంస్థ ఏర్పాటు :**
**మాదక ద్రవ్యాల నియంత్రణ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఉద్యమాల గడ్డను డ్రగ్స్‌కు అడ్డాగా మారిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. మత్తు జోలికి వెళ్తే, వెన్నులో వణుకు పుట్టేలా వ్యవహరిస్తామని తేల్చిచెప్పారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళా వేదికలో గురువారం ఏర్పాటు చేసిన సదస్సులో సీఎం ప్రసంగించారు. "కొమరం భీం జల్, జంగిల్, జమీన్ కోసం పోరాడారు. ఆ తర్వాత చాకలి ఐలమ్మ తదితరులు భూమి కోసం భుక్తి కోసం ఉద్యమించారు. వారి పోరాట స్ఫూర్తితో స్వరాష్ట్రం సాధించే వరకు విశ్రమించలేదు. అలాంటి నేలపై డ్రగ్స్ ప్రభావం పడింది" అని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాసంస్థలు విద్యార్థుల రోజువారి ప్రవర్తనపై నిఘా పెట్టాలని సూచించారు. "చదువు కోసం టీచర్లను నియమించిన విధంగా సైకాలజీ టీచర్లనూ పెట్టుకోవాలి. విద్యార్థులను గమనించి దారిలో పెట్టాలి. యాజమాన్యం, టీచర్లకు కూడా సామాజిక బాధ్యత ఉంది. విద్యాసంస్థల్లో ఓరియంటేషన్ క్లాస్‌లు ఏర్పాటు చేయాలి. విద్యాసంస్థల ఆవరణలో డ్రగ్స్ వాడుతూ దొరికితే ఆ యాజమాన్యాలపై కూడా కేసులు పెడతాం" అని హెచ్చరించారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశ మనుగడకే ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. "ఒక దేశాన్ని దెబ్బతీయడానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేం. కానీ మాదక ద్రవ్యాలు తరలించే వారు తెలంగాణ సరిహద్దుల్లో అడుగు పెట్టాలంటే ఒకటికి వంద సార్లు ఆలోచించేలా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇప్పటికే ఆదేశాలిచ్చాం" అని చెప్పారు. "యుద్ధం, సైనికులు అంటే.. ఒకప్పుడు పంజాబ్ గుర్తుకొచ్చేది. అలాంటి రాష్ట్రం ప్రస్తుతం మత్తు పదార్థాల వలలో చిక్కుకుంది. ఆ పరిస్థితి మన రాష్ట్రానికి రాకూడదు. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి. ఐటీ, ఫార్మా హబ్‌గా ఉండాలే తప్ప గంజాయి హబ్‌గా మారకూడదు. యువతను సరైన మార్గంలో పెట్టాలి" అని అన్నారు. యువతను అభివృద్ధి పథం వైపు నడిపించేందుకు స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చామనీ, 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క బంగారు పతకం రాకపోవటం గురించి ఆలోచించి, ప్రపంచం మెచ్చేలా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. పివి.సింధూ, నిఖిత్ జరీనా, దీప్తి మొదలగు క్రీడాకారులకు ప్రభుత్వం ఉన్నత స్థాయి ఉద్యోగాలిచ్చి గౌరవించిందనీ, యువతకు సాంకేతిక నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్నారు. క్రీడలతో పాటు రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు 2040 విజన్ డాక్యుమెంట్ రూపొందించామనీ, పదేండ్లలో ఒక ట్రిలియన్, 20 ఏండ్లలో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యంగా పని చేస్తున్నామని వివరించారు. చాక్లెట్లు, ఐస్‌క్రీముల్లో గంజాయి, డ్రగ్స్ కలిపి విక్రయిస్తున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయి నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈగల్ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుందన్నారు. సినీ హీరోలు రామ్‌చరణ్‌తేజ, విజరు దేవరకొండ, పుల్లెల గోపిచంద్ లాంటి వారు ప్రభుత్వం చేపట్టిన డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం తమ వంతు ప్రయత్నం చేస్తున్నారని అభినందించారు. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకున్నా పట్టుదల, కఠోర శ్రమతోనే సినీ రంగంలో లెజెండరీగా చిరంజీవి గుర్తింపు పొందారని గుర్తు చేశారు. ఆయన ఏ రోజూ వ్యసనాలకు బానిస కాలేదని అన్నారు. సినిమాల్లో పోషించిన పాత్రలు పాజిటివ్‌గా ఉన్నా, నెగెటివ్‌గా ఉన్నా వారి నిజజీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని సీఎం యువతకు పిలుపునిచ్చారు. అంతకు ముందు డ్రగ్స్ మహమ్మారి వల్ల జరిగే అనర్థాలపై సురేశ్‌పాణి రూపొందించి షార్ట్ ఫిల్మ్‌తో పాటు నల్లగొండ గద్దర్ పాడిన పాటను ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి అవిష్కరించారు.

హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, 'దేశాన్ని నాశనం చేయాలంటే యుద్ధం అవసరం లేదు. యువతకు డ్రగ్స్ అలవాటు చేస్తే చాలు. డ్రగ్స్ మన జీవితాల్ని నాశనం చేస్తాయి. వీటికి దూరంగా మనమంతా ఆరోగ్యంగా ఉండాలి. వ్యాయామం చేయాలి' అని అన్నారు.

'గతంలో కొన్ని స్కూల్స్ బయట డ్రగ్స్ అమ్ముతున్నారని తెలిసి చాలా బాధేసింది. అప్పుడు నేను తండ్రిని కాదు. ఇప్పుడు నేనూ ఒక తండ్రిని. డ్రగ్స్ నివారణను మన కుటుంబంతో మొదలు పెట్టి స్కూల్, సమాజాన్ని బాగు చేసుకుందాం. ప్రతి ఒక్కరూ ఒక్కో సైనికుడిలా మారదం.. డ్రగ్స్‌ని నిర్మూలిద్దాం' అని హీరో రామ్‌చరణ్ అన్నారు.

ఎఫ్‌డీసీ చైర్మన్, నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, 'మలయాళ చిత్ర పరిశ్రమలో మాదిరిగానే ఇక్కడ కూడా ఎవరైన డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయితే ఇండిస్ట్రీ నుంచి బహిష్కరించేలా చర్యలు తీసుకోవాలి. అప్పుడే సమాజానికి సందేశం వెళుతుంది. దీనిపై సినీ పెద్దలతో చర్చిస్తాను' అని తెలిపారు.

అనంతరం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా తీసిన మూడు షార్ట్‌పిల్మ్‌లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, కొండా విశ్వేశర్‌రెడ్డి, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ దిల్‌రాజు, ప్రముఖ సినీ నటులు రామ్‌చరణ్‌తేజ, విజయ దేవరకొండ, ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, డీజీపీ జితెందర్, టీజీ న్యాబ్ డీజీ.సందిప్‌శాండిల్య తదితరులు పాల్గొన్నారు.

కొమరం భీం జల్, జంగిల్, జమీన్ కోసం పోరాడారు ఆ తర్వాత చాకలి ఐలమ్మ తదితరులు భూమి కోసం భుక్తి కోసం ఉద్యమించారు. వారి పోరాట స్ఫూర్తితో స్వరాష్ట్రం సాధించే వరకు విశ్రమించలేదు. అలాంటి నేలపై డ్రగ్స్ ప్రభావం పడింది

# ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో నాణ్యమైన విద్య



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు సర్కారు కట్టుబడి ఉందని విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా అన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యా నాణ్యతను మెరుగుపర్చేందుకు మేధోమథనం జరిపేందుకు జిల్లా ఇంటర్ అధికారులు, ప్రిన్సిపాళ్లఓ రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశాన్ని గురువారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవె మాట్లాడుతూ నాణ్యమైన విద్యే సమాజ రూపాంతరం, విద్యార్థుల భవిష్యత్కుఉ ఆధారమని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థికి అవసరమైన నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన మద్దతు లభించేలా ప్రిన్సిపాళ్లు, డీఐఈవోలు సమిష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో సుమారు 75 వేల మంది ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందారని వివరించారు. కాలేజీలో చేరిన ప్రతి విద్యార్థి యూడైస్ డేటాలో కచ్చితంగా నమోదు చేయాలని కోరారు. విద్యార్థుల ప్రవేశాలను పెంపొందించడం, వారు తప్పనిసరిగా ఇంటర్ వార్షిక పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. అకడమిక్ కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర మూర్తిమత్వం పెంపొందించేలా ఉండాలని కోరారు. ఇందుకోసం డీఐఈవోలు, ప్రిన్సిపాళ్లతో వివిధ కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. త్వరలో ప్రతి కాలేజీలోనూ తల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశం (పీటీఎం) నిర్వహించాలని సూచించారు. ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమి వంటి ఆన్‌లైన్ వేదికల ద్వారా జేఈఈ, నీట్, క్లాట్, ఎప్‌సెట్ ఉచిత ఆన్‌లైన్ శిక్షణను అందిస్తున్నామని వివరించారు. గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులకు రవాణా, హాస్టల్ సదుపాయాలు టీజీఎస్‌ఆర్టీసీ, సంక్షేమ శాఖలతో సమన్వయం చేసి కల్పిస్తామని అన్నారు. కాలేజీల్లో విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా అకడమిక్ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని కోరారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో వారిని ప్రోత్సహించాలని చెప్పారు. సంక్షేమ శాఖల ద్వారా స్కాలర్‌షిప్ కోసం నమోదు సమయానికి పూర్తి చేయాలని వివరించారు. హెల్ప్, హార్ట్ ఫుల్‌నెస్, ప్రజ్వలా సంస్థల ద్వారా ధ్యానం, మంచి జీవనశైలి, లైంగిక దాడుల నివారణ, జాగ్రత్తలు, మాదక ద్రవ్యాలను నిరోధించడం, లైఫ్ స్కిల్స్ ప్రోగ్రామ్‌లు, బాధ్యతాయుత జీవన శైలి కోసం అవగాహన పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ విద్యాశాఖ సంచాలకులు కృష్ణ ఆదిత్య, సీవోఈ జయప్రదబాయి, డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: క్లాక్‌టవర్ భవిష్యత్ బాగుండాలంటే మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దని రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో గురువారం జిల్లా పోలీస్ యంత్రాంగం, సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవంలో భాగంగా ఎన్‌జీ కళాశాల నుంచి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. కరోనా తర్వాత డ్రగ్స్ వాడకం పెరిగిందని, విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో డ్రగ్స్ అన్నదే ఉండొద్దనీ, విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ కట్టిస్తున్నామని, ఇందులో భాగంగా నల్లగొండలో రూ.34 కోట్లతో స్కిల్ సెంటర్ కట్టిస్తున్నామని అన్నారు. త్వరలోనే సీఎం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభిస్తామని వెల్లడిం చారు. డ్రగ్స్ వాడే వారిని తరిమికొట్టాలన్నారు. విద్యార్థులకు లైఫ్ టర్నింగ్ టైం అని, 20 ఏండ్ల వరకు చదువు, స్పోర్ట్స్, యోగాపై దృష్టిపెట్టాలని సూచించారు. విద్యార్థులు, యువత సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలన్నారు. అవసరమైతేనే ఫోన్ వాడాలని, చదువుపైనే దృష్టి పెట్టాలని.. చదివి పోటీ పరీక్షలు రాస్తూ ఉద్యోగాలు సాధించాలని చెప్పారు. ప్రకాశం బజార్‌లో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల నిర్మిస్తున్నామనీ, డిజిటల్ తరగతులతోపాటు అన్ని సౌకర్యాలూ కల్పిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ.. మిషన్ పరివర్తన కింద వారం రోజులపాటు మాదకద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత ఒక్కసారి డ్రగ్స్ తీసుకుంటే బానిసలు అవుతారని, డ్రగ్స్ గురించి ఏదైనా సమాచారం అందితే డయల్ 100కు ఫోన్ చేయాలని సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. డ్రగ్స్ వాడటం చట్టరీత్యా నేరమని, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడవద్దని కోరారు. అనంతరం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, అదనపు ఎస్పీ రమేష్, డీఈఓ భిక్షపతి, నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, డీడబ్ల్యూఓ కృష్ణవేణి, మార్కెట్ కమిటీ చైర్మెన్ జూకూరి రమేశ్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బోనాలు షురూ ప్రారంభమైన ఆషాఢమాసం




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: "బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, ఐక్యతకు ప్రతీక.. అమ్మవారి ఆశీర్వాదాలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలి.. రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళ్లాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.." అని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఆషాఢమాసం బోనాల ప్రారంభం నేపథ్యంలో గురువారం గోల్కొండలోని శ్రీజగదాంబ మహంకాళి అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. స్పీకర్, మంత్రులు బోనం ఎత్తుకొని పట్టువస్త్రాలతో అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతర ం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో కలిసి స్పీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. గోల్కొండ జగదాంబ అమ్మవారి అనుగ్రహం మనపై ఉండాలనీ, కొన్నేండ్ల నుంచి జంట నగరాల్లో వైభవంగా బోనాల సంప్రదాయం కొనసాగుతోందని అన్నారు. జంట నగరాల్లో నిర్వహించే బోనాల నిర్వహణకు రూ.20 కోట్లు సీఎం రేవంత్‌రెడ్డి ముందుగానే విడుదల చేశారని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గోల్కొండ బోనాలకు ఎంతో ప్రాముఖ్యత, చరిత్ర ఉందన్నారు. జంట నగరాల్లో దారులన్నీ గోల్కొండ వైపే ఉన్నాయనీ, ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారని అన్నారు. అలాగే ప్రజలకు పోలీసులు, అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గతం కంటే మెరుగ్గా అన్ని ఏర్పాట్లూ చేసిందన్నారు. బోనాల నిర్వహణకు రూ.20 కోట్లు ఇచ్చిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ఆషాఢ మాసంలో సంప్రదాయ రీతిలో గోల్కొండ జగదాంబ అమ్మవారికి తొలి బోనం సమర్పించడం.. అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రభుత్వం ఈ బోనాల నిర్వహణకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. నెలరోజుల పాటు జరిగే బోనాల ఉత్సవాల్లో ఎక్కడా ఎలాంటి సంఘటనలూ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ వెంకట్రావు, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, మాజీ ఎంపీ హనుమంతరావు, ఆలయ కమిటీ చైర్మెన్ చిట్టిబాబు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అత్యున్నతమైనది రాజ్యాంగమే

ముంబయి:అమృత్ తెలంగాణ: దేశంలో పార్లమెంటే సుప్రీం అని చాలామంది భావిస్తుంటారనీ, కానీ తన దృష్టిలో రాజ్యాంగమే అత్యున్న తమైనదని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. రాజ్యాంగం పరిధిలోనే భారత ప్రజాస్వామిక వ్యవస్థకు చెందిన శాసన, న్యాయ, కార్యనిర్వాహక శాఖలు పని చేస్తాయన్నారు. రాజ్యాంగంలో సవరణలు చేసే అధికారం పార్లమెంటుకు ఉన్నప్పటికీ, దాని మౌలిక స్వరూపాన్ని పార్లమెంటు మార్చలేదని చెప్పారు. ఈ మేరకు సుప్రీంకోర్టు గతంలో ఒక తీర్పు ఇచ్చిన విషయాన్ని సీజేఐ గుర్తు చేశారు. గత నెలలోనే భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన సీజేఐ గవాయ్‌ను మహారాష్ట్రలోని అమరావతి బార్ అసోసియేషన్ సత్కరించింది. ఈ కార్యక్రమంలో సీజేఐ బీఆర్ గవాయ్ ప్రసంగిస్తూ న్యాయమూ ర్తుల పనితీరు, తన లా కెరీర్‌తో ముడిపడిన పలు కీలక విషయాలను వివరించారు. అధికారంతో పాటు బాధ్యతలు కూడా ఉంటాయనే విషయాన్ని జడ్జీలు గుర్తుంచు కోవాలని సీజేఐ అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులను వెలువరించినంత మాత్రాన ఒక జడ్జీ స్వతంత్రుడు కాలేదని ఆయన చెప్పారు. ప్రజల హక్కులు, రాజ్యాంగ విలువలు, సూత్రాలను కాపాడాల్సిన బాధ్యత న్యాయమూర్తులపైనే ఉంటుందని అన్నారు. ప్రజలు ఏమనుకుం టారు అనే దాని ఆధారంగా జడ్జీలు తీర్పులను ఇవ్వకూడదన్నారు. రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కుల భావనకు అనుగుణంగా స్వతంత్రంగా తీర్పులను వెలువరించాలని జడ్జీలకు సీజేఐ బీఆర్ గవాయ్ సూచించారు. తాను ఇప్పటివరకు ఇచ్చిన తీర్పులన్నీ ఇదే కోణంలో ఉంటాయన్నారు. ప్రజలపై బుల్డోజర్ చర్యలకు వ్యతిరేకంగా తాను తీర్పు ఇచ్చానని, నిలువ

నీడ పొందే ప్రజా హక్కునే పరమావధిగా పరిగణించానని సీజేఐ తెలిపారు.

'నాన్న కోరికను నెరవేర్చినందుకు గర్వంగా ఉంది'

బాల్యంలో తాను ఆర్కిటెక్ట్ కావాలని అనుకునే వాడినని,కానీన్యాయవాదికావాలనితన తండ్రిదాదాసాహెబ్‌గవాయ్‌కోరుకునేవారని సీజేఐ బీఆర్ గవాయ్ గుర్తు చేసుకున్నారు.

# జూరాల ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం: కేటీఆర్



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ ప్రభుత్వం నీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, అందుకు నిదర్శనం జూరాల ప్రాజెక్టులోని 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సరైన ఆలనాపాలనా లేక ఇవాళ జూరాల ప్రాజెక్టు డేంజర్ లో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిఏటా ప్రాజెక్టుకు వరద ప్రవాహం పెరుగుతుందని తెలిసినా..సీఎం రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గం మొద్దు నిద్రలో ఉందని మండిపడ్డారు. స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయించడంలో రేవంత్ సర్కారు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇప్పటికే ఈ ప్రభుత్వ అసమర్థత వల్ల SLBC టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది చనిపోయారని ఆయన ఆరోపించారు. పెద్దవాగుకు గండిపడి 16 గ్రామాలు ముంపునకు గురయ్యాయని తెలిపారు. వట్టెం పంప్ హౌజ్ మునిగిపోయిందని, సుంకిశాల రిటేనింగి వాల్ కుప్పకూలి వందల కోట్ల నష్టం వాటిల్లిందని వివరించారు. ప్రభుత్వం వెంటనే దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు, ఎగువ నుంచి పెరుగుతున్న ఇన్ ఫ్లో ను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## మహాత్మా గాంధీ అందించిన స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణ రావు









తలమడుగు మండలం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సాయంత్రం ప్రారంభించిన జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ నగేష్,జిల్లా కలెక్టర్ రాజర్షి షా, శాసన సభ్యులు పాయాల్ శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జా అంతకుముందు మొక్కలు నాటి కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.




పోలీసుల వందనం స్వీకరిస్తున్న మంత్రులు జూపల్లి కృష్ణారావు గడ్డం వివేక్ వెంకటస్వామి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి తో కలిసి ఆయన జిల్లా కేంద్రానికి వచ్చిన నేపథ్యం లో మంత్రులుగా నియమితులైన తర్వాత తొలిసారి జిల్లాకు రావడంతో వారికి ఉమ్మడి జిల్లా కలెక్టర్ లు, ఎస్పీ లు, ప్రజా ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. స్థానిక గాంధీ పార్కులో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జై బాపు, జై భీం, జై సంవిదాన్ నినాదాలు చేశారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు రాజర్షి షా, అభిలాష అభినవ్, వెంకటేష్ దోత్రే, కుమార్ దీపక్, ఎస్పీలు అఖిల్ మహాజన్, క్రాంతి లాల్ పాటిల్, జానకి షర్మిల, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్, itda po ఖుష్బూ గుప్తా, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమబిందు తదితరులు మంత్రులకు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అక్కడి నుండి అంబేద్కర్ చౌక్ వద్ద డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రులు జూపల్లి కృష్ణ రావు, గడ్డం వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ.... మహాత్మా గాంధీ ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు వెళతామని జిల్లాలోని ఆదివాసీల పరిస్థితులను మెరుగుపరిచి జిల్లా అభివృద్ధి బాటన నడిచేలా శాయ శక్తులా కృషి చేస్తామన్నారు. అహింస పద్దతిలో శాంతియుతంగా స్వాతంత్రం తెచ్చిన మహాత్మ గాంధీని ఆదర్శంగా తీసుకుంటూ ముందుకు సాగుతామన్నారు. మహాత్మా గాంధీ ఆలోచన విధానం, బీ.ఆర్. అంబెడ్కర్ అనుసరించిన జీవన విధానం ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా సమావేశం లో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల ఫలాలు అందించేందుకు మరింత బాధ్యతాయుతంగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణ రావు సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా గురువారం స్థానిక zp సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

ఆయా శాఖల వారిగా సమీక్ష నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ముందుగా రాష్ట్ర మంత్రులను ఎమ్మెల్యేలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. మంత్రులుగా నియమితులైన తర్వాత తొలిసారి జిల్లాకు వచ్చిన నేపథ్యంలో వారిని సత్కరించి అభినందనలు తెలియచేశారు. అనంతరం ఆయా జిల్లాల కలెక్టర్లు శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు ఇతరత్రా వివరాలను వెల్లడించారు. శాఖల వారిగా జరిగిన సమీక్షలో ఎమ్మెల్యేలు పలు సమస్యలను ప్రస్తావించగా వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని మంత్రులు ఆదేశించారు. ప్రజా ప్రభుత్వ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని ఈ సందర్భంగా మంత్రులు స్పష్టం చేశారు. సమావేశంలో ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు రాజర్షి షా, అభిలాష అభినవ్, వెంకటేష్ దోత్రే, కుమార్ దీపక్, ఎస్పీలు అఖిల్ మహాజన్, క్రాంతి లాల్ పాటిల్, జానకి షర్మిల, ఎంపీ గోడం నగేష్, mlc దండె విట్టల్, ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, పాయల్ శంకర్, మహేశ్వర్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, వెడమ బొజ్జు పటేల్, రామారావు పాటిల్ తో పాటు ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణ రావు మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం చేపట్టిన పథకాల ఫలాలు పూర్తి పారదర్శకథతో నిర్ణిత సమయంలో అర్హులకు చేరాలన్నారు. ప్రభుత్వాలు చేసే చట్టాలు అమలు చేసే బాధ్యత అధికారులపై ఉన్నందున అధికారులు మనస్ఫూర్తిగా విధులు నిర్వహిస్తేనే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందని పేర్కొన్నారు. గ్యాస్ సబ్సిడీ పథకం అమలులో క్షేత్ర స్థాయిలో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భూ భారతి ద్వార నిర్దేశిత సమయంలోపు సమస్య పరిష్కారమయ్యేలా చూడాలని, గ్రామస్థాయిలోనూ పథకాల అమలుపై సమగ్ర నివేదిక రూపొందించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్ర పర్యవేక్షణ తప్పనిసరి అన్నారు. ఎటువంటి సమస్య ఉన్నా జిల్లా ప్రజలు దరఖాస్తును సంబంధిత అధికారికి వాట్స్ ఆప్ ద్వార అందించాల

## ఎల్ వో సి అందజేసిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జీ విఠల్ రెడ్డి,



భదితుడికి ఎల్ వో సి అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే పెట్టాలని విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా భైంసా జూన్ 26 అమృత్ తెలంగాణ ఎల్ఓసి లను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,కు మరియు పంచాయతీరాజ్ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే, జి విఠల్ రెడ్డి సుమారు 4 లక్షల 50 వేయిల రూపాయల ఎల్ఓసి కాపీలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

1. కుంటాల మండలంలోని అంబకంటి గ్రామానికి చెందిన ఏనుకొండ పద్మ w/o రాములు ఆరోగ్యం బాగాలేక నిమ్స్ లో ఆసుపత్రి చికిత్స పొందుతున్న విషయం మాజీ శాసనసభ్యులు గారి దృష్టికి తీసుకురాగా ఆయన సుమారు 2 లక్షల 50 వేల ఎల్ఓసి కాపీని ఈరోజు భాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

2. భైంసా పట్టణ కేంద్రంలోని మహమ్మద్ జాఫర్ హైమద్ s/o అబ్దుల్ ఖాదర్ గారికి ఆరోగ్యం బాగాలేక నిమ్స్ ఆస్పత్రిలో చేరడం జరిగింది

విషయాన్ని మాజీ శాసనసభ్యులు శ్రీ జీ విఠల్ రెడ్డి గారి దృష్టికి తీసుకురాగ సుమారు 2 లక్షల రూపాయల ఎల్ఓసి కాపీని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబకంటి మాజీ సర్పంచ్ ప్రవీణ్, మాజీ జడ్పిటిసి గజ్జరామ్, నర్సయ్య తదితరులు ఉన్నారు.

## శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ వల్ల నష్టపోయింది ముధోల్ నియోజకవర్గమే

అమృత్ తెలంగాణ: 50 గ్రామాలు ముంపుకు గురయ్యాయి తలాపున గోదావరి ఉన్న సాగు నీరు లేదు 28 ప్యాకేజీ పూర్తి చేస్తే నియోజకవర్గం సస్యశ్యామలం ఇంచార్జి మంత్రి జూపల్లికి సమస్య ను విన్నవించిన ఎమ్మెల్యే పటేల్ శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు వల్ల ముధోల్ నియోజకవర్గానికి ఒరిగింది ఏమీ లేదు, ముధోల్ నియోజకవర్గానికి ఎక్కువ నష్టం వాటిల్లిందని 50 గ్రామాలు ముంపుకు గురి అయ్యాయని ఇప్పటికైనా నియోజకవర్గానికి న్యాయం చేసి 28 ప్యాకేజి పూర్తి చేసి రైతాంగానికి సాగు నీరు అందించాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ను కోరారు అప్పటి రాష్ట ముఖ్య మంత్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ప్రాణ హిత చేవెళ్ల ప్యాకేజి పనులను పూర్తి చేయాలన్నారు. త లాపున గోదావరి ఉన్న నియోజకవర్గ రైతాంగానికి సాగునీరు అందడం లేదని గత పది సంవత్సరాల్లో 27 28 ప్యాకేజీ పనులు పాలకుల నిర్లక్ష్యం మూలంగా అసంపూర్తిగా ఉన్నాయని, 28 ప్యాకేజీ పూర్తిచేస్తే నియోజకవర్గం లోని తానూర్,ముధోల్, కుబీర్, మండలాల రైతులకు సాగునీరు అంది నియోజకవర్గం సస్యశ్యామలమవుతుందన్నారు. అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాణహిత చేవెళ్ల ను పూర్తి చేస్తామని మాట ఇచ్చారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు వెచ్చించి, పనులు పూర్తిచేస్తే రైతులకు సాగునీరు అందుతుందని తెలిపారు.

## సుగుణక్కను సన్మానించిన ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని కంది శ్రీనివాన్ రెడ్డి క్యాంపు కార్యాలయం,ప్రజాభవన్ ను టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క గురువారం సందర్శించారు.నూతనంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలుగా నియామకం కావటంతో ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆయన క్యాంప్ కార్యాలయానికి సుగుణక్క వెళ్ళటంతో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా సుగుణక్కను కంది శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతం కోసం అందరం కలిసి కట్టుగా పని చేస్తూ, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదామని సుగుణక్క పేర్కొన్నారు.పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ మాజీ మంత్రి చిలుకూరి రామచందర్ రెడ్డి నివాసానికి వెళ్లి నివాళులు మంత్రులు జూపల్లి కృష్ణారావు గడ్డం వివేక్ వెంకటస్వామి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : అదిలాబాద్ పట్టణానికి విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారితో పాటు వివేక్ వెంకటస్వామి మంత్రి వర్యులు జిల్లా మాజీ మంత్రివర్యులు స్వర్గీయ చిలుకూరి రామచంద్ర రెడ్డి నివాసానికి విచ్చేసి ఆయన గారి ఫోటో కి పూల ద్వారా నివాళులర్పించడం జరిగింది అనంతరం కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి వారి బాగోగుల గురించి చర్చించనైనది జిల్లాలో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ ద్వారా చేపడుతున్నకార్యక్రమాలను సమీక్షిస్తూ సీనియర్ కార్యకర్తలను పార్టీ సీనియర్ నాయకులను కలవడం జరిగింది జిల్లా లోపార్టీ యొక్క పునర్ వైభవాన్ని తీసుకురావడానికి నాయకులతోపాటు కార్యకర్తలంతా ఒక్కతాటిపైకి వచ్చే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు ఈ



మంత్రులు సన్మానిస్తున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి అంబకంటి అశోక్

కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి, మాజీ టీ పి సి సి జనరల్ సెక్రటరీ గంద్రత్ సుజాత,మాజీ డి సి సి అధ్యక్షులు సాజిద్ ఖాన్, హౌసింగ్ బోర్డ్ మాజీ కౌన్సిలర్ శ్రీ అంబకంటి అశోక్ కుమార్ , ఆదిలాబాద్ మండల అధ్యక్షులు సంజయ్ దూబే గారు, సేవాదళ్ అధ్యక్షులు మోతిరం తో పాటు పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది

## ఓటర్ లిస్ట్ నుంచి చెన్నమనేని రమేష్‌బాబు పేరు తొలగింపు

వేములవాడ :అమృత్ తెలంగాణ: వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు పేరు ఓటర్ జాబితా నుంచి తొలగించడానికి రెవెన్యూ శాఖ చర్యలు ప్రారంభించింది. ఇటీవల తెలంగాణ హైకోర్టు ఇచ్చిన కీలక తీర్పు మేరకు, చెన్నమనేని రమేష్ భారత పౌరుడు కాదని ప్రకటించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. గురువారం వేముల వాడలోని ఆయన నివాసానికి రెవెన్యూ అధికారులు ఫారమ్ 7 ప్రకారం నోటీసు అందజేశారు. రిజిస్ట్రార్ పోస్టు ద్వారా పంపిన ఈ నోటీసులో, ఓటర్ జాబితా నుంచి ఆయన పేరు తొలగిస్తున్నట్టు పేర్కొన్నారు. పేరు తొలగింపుపై



రమేష్‌బాబుకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే, జులై 2వ తేదీ లోగా సమాధానం ఇవ్వాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ నోటీసులు తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు.. ఎన్నికల శాఖ ఆదేశాలతోనే జారీ చేసినట్టు రెవెన్యూ శాఖ వెల్లడించింది. అయితే, ఇంతవరకూ చెన్నమనేని రమేష్‌బాబు దీనిపై స్పందించలేదు.

# అదిలాబాద్ జిల్లాకు మొదటిసారిగా వచ్చిన ఇద్దరు మంత్రులు కు స్వాగతం తెలిపిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి




మంత్రి వివేక్ వెంకటస్వామి శాలువా కప్పిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



మంత్రి జూపల్లి కృష్ణారావు శాలువా కప్పిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



మావల వద్ద మంత్రులకు స్వాగతం తోరణం తో కాంగ్రెస్ నాయకులు



మంత్రి జూపల్లి కృష్ణారావు పక్కన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియమితులైన తర్వాత ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి తొలిసారిగా విచ్చేసిన రాష్ట్ర పర్యాటక ,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర గనులు,కార్మిక, ఉపాధి శిక్షణ శాఖ ల మంత్రి వివేక్ వెంకట స్వామి మావల వద్ద ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అనంతరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, గాంధీ పార్క్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి, కొమరం భీమ్ చౌక్ లోని కొమరం భీం విగ్రహానికి మంత్రులు,ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు ఎమ్మెల్సీ దండే విఠల్ , డిసిసిబి చైర్మన్ అడ్డి బోజారెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి ఆత్రం సుగుణక్క,మాజీ ఎంపీ సోయం బాపూరావు, ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గ ఇన్చార్జిలు కంది శ్రీనివాసరెడ్డి ,ఆడే గజేందర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రాన్ని విచ్చేసిన మంత్రులకు పోలీసులు గౌరవం సమర్పించడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర గనులు, భూగర్భలి శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి స్వాగతం పలికిన మాల సంఘం నాయకులు



అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రులు జూపల్లి కృష్ణారావు గడ్డం వివేక్ వెంకటస్వామి



మంత్రికి వినతి పత్రం అందిస్తున్న మాల సంఘం జిల్లా నాయకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ కు విచ్చేసిన సందర్భంగా జిల్లా మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంత్రి కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది.అలాగే జిల్లా మాల సంక్షేమ సంఘ భవనానికి ప్రహరీ గోడ నిర్మాణం మరియు ఇతర అవసరాల నిమిత్తం నిధులు మంజూరు చేయాలని జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంత్రి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలలో మాలలకు అన్యాయం జరగకుండా చూడాలని కోరడం జరిగింది. ఆదిలాబాద్ జిల్లా వెనుకబడ్డ జిల్లా కావున ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అదనపు యూనిట్లు మంజూరు చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లన్న వ్యవస్థాపక అధ్యక్షులు బేర దేవన్న జిల్లా మాజీ అధ్యక్షులు సూరం భగవాండ్లు ,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పాశం రాఘవేంద్ర

జిల్లా ఉపాధ్యక్షులు మలపతి సుభాష్ జిల్లా ఉపాధ్యక్షులు ఎలుక రాజు జిల్లా సహాయ కార్యదర్శి ముల్కల రాజేశ్వర్ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ గ, సీనియర్ నాయకులు సింగరి అశోక్ మేదరి స్వామి మాజీ కోశాధికారి గడుగు నరేందర్ పెద్ద సంఖ్యలో మాల సంఘం నాయకులు పాల్గొన్నారు

# మంత్రాలు, తంత్రాలు తాయిత్తులతో ప్రజలను మోసం చేస్తున్న నకిలీ బాబా అరెస్ట్ - ఇచ్చోడా సీఐ బండారి రాజు

పజలు బాబాలను నమ్మకుండా చైతన్యంగా వ్యవహరించాలని సూచన.
అమాయకులకు, ఆదివాసీలకు తాయిత్తులతో వ్యాధులు, రోగాలు నయమైతాయని నమ్మిస్తూ మోసం చేస్తున్న నిందితుడు.
నిందితునిపై ఇచ్చోడా పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు.
నిందితుడు షేక్ అహ్మద్ S/O షేక్ గుల్వీర్, కోకస్మన్నూర్, ఇచ్చోడ మండలం అరెస్ట్





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఇచ్చోడా సీఐ బండారి రాజు తెలిపిన వివరాల ప్రకారం, ఇచ్చోడ మండలం కోకస్మన్నూరు గ్రామానికి చెందిన నిందితుడు షేక్ అహ్మద్ S/O షేక్ గుల్వీర్, ప్రజల వద్ద తాయెత్తులు కడుతూ వ్యాధులు రోగాలు నయం చేస్తానంటూ బురిడీ కొట్టిస్తున్న సందర్భంలో ఇచ్చోడ పోలీసులు నిందితునిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ ఎలాంటి అనారోగ్య సమస్యలకైనా ప్రభుత్వ ప్రైవేటు రంగ వైద్యులను సంప్రదించాలని బాబాలను నమ్మడంతో ఎలాంటి ఉపయోగం ఉండదని తెలిపారు. మంత్ర తంత్రాలతో వ్యాధులు నయం కావనే విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. ఇలాంటి బాబాలు మరే ఏ గ్రామంలో అయినా ప్రజలను మోసం చేస్తున్నట్లు తెలిసిన యెడల జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని వారిపై తగు చర్యలను తీసుకుంటుందని తెలిపారు.

# జైనథ్ మండలంలో ఉద్రిక్తత పరిస్థితులు.. బి ఆర్ఎస్ పార్టీ నాయకులతో పాటు గ్రామస్తులపై పోలీసుల జులుం





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : గత రాత్రి కురిసిన వర్షానితో : ఇళ్లలోకి వర్షపు నీరుచేసి కుటుంబ సభ్యులు పిల్లలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు..జైనథ్ రాత్రి నుంచి ఏకధాటిగా వర్షం కురుస్తోంది. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఎత్తు పెంచడంతో వర్షపునీరు ఇళ్లలోకి చేరింది. దీంతో బాధితులు గురువారం ఉదయం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. బాయతులకు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు అండగా నిలుస్తూ వారి నిరసనలో పాలుపంచుకున్నారు.. వర్షపు నీరు ఇళ్లలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ డిమాండ్ చేస్తూ జాయిన్ జాతీయ రహదారిని దిగ్బంధించారు.. అధికారులు వెంటనే స్పందించాలని కోరారు.

సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వారిని అరెస్టు చేసే క్రమంలో ఉద్రిక్తతకు దారితీసింది.. వారి సమస్యలు పరిష్కారం చాలని కోరాగ పోలీసులు తమపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని వాపోయారు...

# ఫిర్యాదుదారున్ని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన వ్యక్తి అరెస్టు, రిమాండ్.

గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు.
నిందితుడు భూమేష్, పాత్రికా రంగంలో విలేకరిగా పనిచేస్తున్నాడు.
బెదిరింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక.
14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్ కు తరలింపు.
ఇచ్చోడా సీఐ బండారి రాజు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఇచ్చోడా సిఐ బండారి రాజు తెలిపిన వివరాల ప్రకారం, ఫిర్యాదు దారు అరుగుల సంతోష్ గుడియాత్నూర్ మండలానికి చెందిన వ్యక్తి గత 20 సంవత్సరములుగా తాటి కల్లు తీస్తూ జీవనోపాధి చేసుకుంటున్న వ్యక్తి, ఇతనిని ఒక రోజు భూమేష్ అనే వ్యక్తి ఒక మీడియా వ్యక్తిగా పరిచయం చేసుకొని, తనను పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగిందని, లేనియెడల కల్తీ మద్యం విక్రయిస్తున్నావు ప్రజల అనారోగ్యానికి గురి అవుతున్నారు అని మీపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి నేను జైలుకు పంపిస్తానని బెదిరించి అతని వద్ద నుండి 2000 రూపాయలను తీసుకోవడం జరిగింది. ఈ కారణం చే బాధితుడు గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టి నిందితుడు భూమేష్ ను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. మరి ఇతర వ్యక్తులైన మీడియా సంస్థల పేరు చెప్పుకొని విలేకరినంటూ బెదిరించి డబ్బులు వసూలు చేసిన పోలీసు యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.

# ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మైనారిటీ సంక్షేమ వసతి గృహం ఆవరణలో కోటి 40 లక్షలతో నిర్మించిన మైనారిటీ కామన్ సర్వీస్ సెంటర్







ఆదిలాబాద్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు వివేక్ వెంకటస్వామి మొదటిసారిగా జిల్లాకు చేసిన సందర్భంగా ఎమ్మెల్యే సన్మానించడం జరిగింది

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ సర్వీస్ సెంటర్ ను ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎంపినగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, వసతులను సద్వినియోగం చేసుకొని పురోభివృద్ధి సాధించాలని సూచించారు.

కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, అధికారులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యం

రాయపోల్ : అమృత్ తెలంగాణ: విద్యార్థులు జీవితంలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి, ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ఉపయోగకరమని లయన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ అధ్యక్షులు మల్లేశం అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటలు సమానంగా చూడాలన్నారు. శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలి, ఆరోగ్య పరిరక్షణకు ప్రతిరోజు వ్యాయామం చేయాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడ సామాగ్రి అందజేసిన లయన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ వారిని ప్రత్యేకంగా అభినందించారు.

# గుంతలమయంగా వీరాపూర్ కాల్వ బ్రిడ్జి

బెజ్జంకి :మండల పరిధిలోని బేగంపేట,లక్ష్మీపూర్, వీరాపూర్ గ్రామ ప్రజలు ప్రమాదపుటంచునాప్రయాణం చేస్తున్నారు.గత కొద్దేండ్లుగా వీరాపూర్ గ్రామ శివారులోని వరదకాల్వ బ్రిడ్జి వద్ద రోడ్డు గుంతలమయమై వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. గుంతలమయమైన బ్రిడ్జి నుండే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రయాణం సాగిస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి గుంతలమయమైన వరద కాల్వ బ్రిడ్జి వద్ద రోడ్డుకు మరమ్మతులు చేయాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములమవుదాం

రాయపోల్ : అమృత్ తెలంగాణ: గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంకల్పంలో మనమందరం భాగస్వాములవుదామని తొగుట సిఐ షేక్ లతీఫ్ అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా రాయపోల్ మండల కేంద్రంలో విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించి, మానవహారం నిర్వహించారు. జూన్ 26 న అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా తదనంతర పరిణామాల గురించి అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో యువత డ్రగ్స్ పట్ల ఆకర్షితులవుతూ శారీరకంగా అనారోగ్యానికి గురవుతున్నారు. కొంతమందిలో మానసికంగా మార్పులు జరిగి విచక్షణ కోల్పోయి దొంగతనం, హత్యలు, హత్యాచారం, ఇతరులపై దాడికి దిగటం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ జైలు పాలు అవుతున్నారు. అటువంటి వ్యక్తులు కుటుంబానికి సమాజానికి అత్యంత ప్రమాదకరం. కావున రాబోవు తరం చెడు వ్యసనాల బారినపడి సమాజ విగ్రహాలుగా కాకూడదంటే విద్యార్థి దశ నుండే మాదక ద్రవ్యాల పట్ల అవగాహన కలిగి ఉండటం అవసరమన్నారు. అంతేకాకుండా కల్తీ కళ్ళు, గంజాయి వంటి వాడకం సమాజంలో విరివిగా ఉన్న నేపథ్యంలో పిల్లలు తమ చుట్టుపక్కల ఉన్న బంధువులు, స్నేహితులు కుటుంబ సభ్యులలో ఎవరికైనా ఇలాంటి చెడు అలవాట్లు ఉంటే, వాటి వలన ఎదుర్కొని పరిణామాలను తెలుపాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా గంజాయి,ఇతర



మాదకద్రవ్యాలైన సేవించేవారు ఉంటే వారి సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా 100 కు ఫోన్ చేసి తెలిపాలని సమాచారం ఇవ్వాలన్నారు. ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడుతాయన్నారు. మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్ఐ రఘుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, కేజీబీవీ, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి



పరకాల:అమృత్ తెలంగాణ: పరకాల పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిఅన్నారు. గురువారం పరకాల పట్టణంలో టియుఎఫ్ఐడిసి నిధులతో జరుగుతున్న పనులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం సీఎంఎస్ గోదాం కాలనీ, యూనియన్ బ్యాంక్ ప్రాంతం, బస్టాండ్ పరిసర తదితర ప్రాంతాలను పరిశీలించారు. డిపిఆర్ కి అనుగుణంగా పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరకాల మున్సిపాలిటీని సుందరీకరణ చేసి అభివృద్ధిలో ముందు ఉంచాలని,మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులను సమన్వయం చేస్తూ ముందుకెళ్లాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు, కొత్త అభివృద్ధి పనులను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని ఎంఎల్ఏ అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కడారి సుష్మ, ఆర్డిఓ డాక్టర్ కే నారాయణ, ఎమ్మార్వో విజయలక్ష్మి, ఇంజనీరింగ్ అధికారులు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

హుస్నాబాద్ రూరల్ :అమృత్ తెలంగాణ: జులై 1న డాక్టర్స్ డే సందర్భంగా హుస్నాబాద్డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టే మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్ లో ఆయనను కలిసిన డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు ఉచిత వైద్య శిబిరానికి మంత్రిని హాజరుకావాలని ఆహ్వానించారు. మంత్రి చేతుల మీదిగా ఉచిత శిబిరం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని బురుజు ప్రక్కన గల రైతు బజార్ లో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ శిబిరం లో 15 మంది వైద్యులు వివిధ విభాగాలకు చెందిన సేవలను




అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రాంత ప్రజలు వినియోగించుకోవలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డా.అక్కు శ్రీనివాస్, అధ్యక్షుడు డా.కోండి సప్త ఋషి, ప్రధాన కార్యదర్శి డా.రమాదేవి, కోశాధికారీ సందీప్ కుమార్,సలహా దారులు డా.ఎల్.ధర్మ నాయక్, జాగిరి తిరుపతి తదితరులు తెలిపారు..


# పరకాలలో మొర్రం దందా.?

పరకాల : అమృత్ తెలంగాణ: హనుమకొండ జిల్లా పరకాల మండలం నాగారం గ్రామంలో మొరం దందా కోసం పంచాయతీ ట్రాక్టర్ వినియోగిస్తున్నట్లు సమాచారం. గత మూడు రోజులుగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను ఎలాంటి అనుమతులు లేకుండా మొర్రం దందా కోసం వినియోగిస్తున్నట్లు గ్రామస్తులు బహిరంగంగా చర్చించుకోవడం గమనార్హం. గ్రామపంచాయతీ ట్రాక్టర్ను వినియోగించి ప్రయివేట్ వ్యక్తులకు మొర్రం తరలిస్తుండగా అందుకు సంబంధించిన ఫోటోలను సెల్ఫోన్లో చిత్రీకరించిన ఓ యువకున్ని కొంతమంది వ్యక్తులు దాడి చేసి సెల్ ఫోన్ సైతం గుంజుకున్నట్లు



సమాచారం. ఇందుకు సంబంధించి ఆ యువకుడు పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. మొర్రం దందా మండలానికి చెందిన ఓ కీలక నేత కనుసన్నల్లో సాగుతున్నట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఈ విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి కిరణ్ ను ఫోన్లో సంప్రదించి వివరణ కోరగా.. మొర్రం తరలించిన మాట వాస్తవమే.. గ్రామంలో వాటర్ ట్యాంక్, చేతి పంపు వద్ద పోయించడం జరిగిందన్నారు. డీపీఓ సూచన మేరకు మొర్రం తరలింపు ఆపినట్లు తెలిపారు.

# పవన్ కళ్యాణ్ నుంచి ఆ విషయం నేర్చుకోవాల్సిందే!



హీరోయిన్లు ఎవరైనా సరే టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కు వెళ్తారు. కానీ నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. మున్నా మైఖెల్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమకు పరిచయమైన నిధికి ఆ సినిమా తర్వాత తెలుగులో అవకాశాలొచ్చాయి. దీంతో అమ్మడు టాలీవుడ్ లోనే సినిమాలు చేసుకుంటూ ఇక్కడే ఉండిపోయింది. తాను ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చానని, సినిమాల్లోకి రావడమే తనకు సక్సెస్ తో సమానమని చెప్తున్న నిధి, తాను నమ్మిన కథలను మాత్రమే సెలెక్ట్ చేసుకుని, వాటిపైన మాత్రమే ఫోకస్ చేస్తానని అంటోంది. వరుసగా కమర్షియల్ సినిమాలు చేయడానికి తానేమీ హీరోని కాదని, ఒకవేళ అలా చేసినా అన్నీ ఒకే తరహా సినిమాలు చేస్తున్నానని విమర్శిస్తారని, అందుకే గొప్ప కథలను ఎంచుకుని మరీ చేస్తున్నట్టు నిధి పేర్కొంది అయితే కెరీర్ స్టార్టింగ్ నుంచి యంగ్ హీరోలతోనే సినిమాలు చేసుకుంటూ వచ్చిన నిధి ఒక్క స్టార్ హీరోతో కూడా కలిసి నటించింది లేదనుకుంటున్న టైమ్ లో అమ్మడికి ఒకేసారి పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న హరిహర వీరమల్లుతో పాటూ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో అవకాశాలొచ్చాయి. ఒకేసారి ఇద్దరు స్టార్ హీరోల సరసన ఛాన్స్ రావడంతో నిధి కెరీర్ టర్న్ అయిపోతుం దనుకున్నారంతా. కానీ ఆ సినిమాలు ఇప్పటివరకు రిలీజైంది లేదు. ఏదో కారణాలతో సినిమాలు వాయిదాల మీద వాయిదాలు పడుతుండటంతో చేసేదేమీ లేక నిధి ఆ సినిమాల రిలీజుల కోసం వెయిట్ చేస్తుంది. ఇదిలా ఉంటే ఆ ఇద్దరు హీరోలతో కలిసి నటించిన వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ను నిధి తాజాగా ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. లైలా స్థానం ఎంతంటే? వీరమల్లు కోసం తాను ప్రత్యేకంగా గుర్రపు స్వారీ, కథక్ నేర్చుకున్నానని, పవన్ తో కలిసి నటించే అవకాశం రావడమే తన అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పిన ఆమె, ఆయన సెట్స్ లో ఉన్నప్పుడు ఎంతో ఏకాగ్రతతో ఉంటారని, యాక్షన్ అని చెప్పగానే చుట్టుపక్కల ఏం జరుగుతుందో కూడా పట్టించుకోకుండా తన పాత్రలోకి వెళ్తారని, ఆయన్ను చూసి ఆ క్వాలిటీని అలవాటు చేసుకోవాలనుకుంటున్నట్టు చెప్పింది నిధి.

# కన్నప్పకు ప్రభాస్ షాకింగ్ రెమ్యూనరేషన్!


ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను మంచు మోహన్ బాబు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టుగా రూపొందుతున్న సినిమా కన్నప్ప. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను మంచు మోహన్ బాబు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో ప్రభాస్ ఓ కీలక పాత్ర లో నటిస్తున్న విషయం తెలిసిందే. కన్నప్పలో ప్రభాస్ పాత్ర చాలా కీలకంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో ప్రభాస్ నటిస్తున్నాడన్న వార్త బయటకు రాగానే కన్నప్పపై ఉన్నట్టుండి ఒక్కసారిగా హైప్ భారీగా పెరిగింది. ఇప్పటికే ఈ మూవీ నుంచి ప్రభాస్ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా మేకర్స్ రివీల్ చేశారు. దీంతో కన్నప్పలో కీలక పాత్ర చేస్తున్న ప్రభాస్ రెమ్యూనరేషన్ ఎంత అని తెలుసుకోవాలని అందరూ ఆసక్తిగా ఉ న్నారు. మామూలుగా అయితే ప్రభాస్ ఒక్కో సినిమాకు రూ.100 కోట్ల నుంచి



రూ.150 కోట్ల వరకు బడ్జెట్ ను బట్టి ఛార్జ్ చేస్తుంటాడు. అది కాకుండా కొన్ని సార్లు లాభాల్లో వాటా కూడా ఇస్తుంటారు నిర్మాతలు. అంతటి డిమాండ్ ఉన్న ప్రభాస్ కన్నప్ప సినిమా కోసం ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఈ సినిమాను చేశాడట. కేవలం తమ ఫ్యామిలీతో ఉన్న అనుబంధంతోనే ప్రభాస్ ఈ సినిమాను చేశాడనే విషయాన్ని స్వయంగా మంచు విష్ణు వెల్లడించాడు. ఏప్రిల్ 25న రిలీజ్ కానున్న ఈ సినిమాకు జాతీయ స్థాయిలో ప్రభాస్ కు ఉన్న క్రేజ్ కలిసొచ్చే ఛాన్సుంది. ఈ సినిమాలో ప్రభాస్ తో పాటూ మోహన్ లాల్ కూడా నటించగా, ఆయన కూడా కన్నప్ప సినిమాను ఎలాంటి రెమ్యూనరేషన్ లేకుండా ఫ్రీ గానే చేశాడని విష్ణు తెలిపాడు. ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రభాస్ వరుస సినిమాలతో చాలా బిజీగా ఉన్నాడు. మారుతి దర్శకత్వంలో ది రాజా సాబ్ తో పాటూ హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ సినిమాలు చేస్తున్న ప్రభాస్ ఆ తర్వాత సందీప్ రెడ్డి వంగాతో స్పిరిట్ సినిమానే కాకుండా కల్కి2, సలార్2 సినిమాలను కూడా పూర్తి చేయాల్సి ఉంది.

# విశ్వంభర ఇప్పట్లో వచ్చేలా లేదుగా!

సోషియో ఫాంటసీ జానర్ లో రూపొందుతున్న ఈ సినిమాను సమ్మర్ లో రిలీజ్ చేస్తారని ఎప్పట్నుంచో వార్తలొస్తున్నాయి. ఎంతో నమ్మకంగా చేసిన భోళా శంకర్ సినిమా డిజాస్టర్ అవడంతో ఆ తర్వాతి సినిమా విషయంలో చాలా జాగ్రత్తలు, గ్యాప్ తీసుకుని మరీ మెగాస్టార్ చిరంజీవి తన తర్వాతి సినిమాను బింబిసార ఫేమ్ వశిష్ట దర్శకత్వంలో చేయడానికి నిర్ణయం తీసుకున్నాడు. విశ్వంభర అనే టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తుంది. వాస్తవానికి ఈ సినిమాను సంక్రాంతికే రిలీజ్ చేద్దామనుకున్నారు. కానీ సినిమా షూటింగ్ పూర్తి అవకపోవడం, రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ ను సంక్రాంతికి రిలీజ్ చేయాలని నిర్మాత దిల్ రాజు కోరడంతో చిరూ తన సినిమాను పోస్ట్ పోన్ చేసుకున్నాడు. ఆ తర్వాత విశ్వంభరను సమ్మర్ కానుకగా రిలీజ్ చేద్దామనుకున్నారు. లైలా స్థానం ఎంతంటే? సోషియో ఫాంటసీ జానర్



లో రూపొందుతున్న ఈ సినిమాను సమ్మర్ లో రిలీజ్ చేస్తారని ఎప్పట్నుంచో వార్తలొస్తున్నాయి. కానీ ఇప్పుడు పరిస్థితులు చూస్తుంటే విశ్వంభర రిలీజ్ ఇంకా లేటవుతుందని అంటున్నారు. సినిమాకు సంబంధించిన వీఎఫ్ఎక్స్ వర్క్స్ చాలా ఆలస్యంగా జరుగుతుండటమే దీనికి ప్రధాన కారణమని తెలుస్తోంది. వీఎఫ్ఎక్స్ ప్రధానంగా తెరకెక్కుతున్న సినిమా కావడంతో విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో డైరెక్టర్ వశిష్ట చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడట. తను ఆశించిన అవుట్‌పుట్ వచ్చేవరకు కాంప్రమైజ్ అవడం లేదట. టీజర్ విషయంలో వచ్చిన నెగిటివిటీని దృష్టిలో పెట్టుకునే వశిష్ట ఇంత జాగ్రత్త పడుతున్నట్టు తెలుస్తోంది. దీన్ని బట్టి చూసుకుంటే విశ్వంభర మరింత ఆలస్యమవడం ఖాయమని అర్థమవుతుంది. ఈ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటిస్తుండగా, ఆస్కార్ విజేత కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు.






అవనీత్ కౌర్ హాట్ ఇన్ శారీ

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com